
2 లో

## ఎస్పీ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జులై : 07 ఆదివారం సంపుటి : 28 సంచిక : 163

# మల్లన్న సేవలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏ.వి. రవీంద్రబాబు దంపతులు



అగ్ని న్యూస్ ,శ్రీశైలం : శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏ.వి. రవీంద్ర బాబు దంపతులు దర్శించుకున్నారు. దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ మహాద్వారం వద్ద దేవస్థానం ఈవో డి. పెద్దిరాజు , అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. జస్టిస్ ఏ.వి .రవీంద్ర బాబు దంపతులు స్వామి వారికి రుద్రాభిషేకం , అమ్మ వారికి కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు.అమ్మవారి ఆలయ ప్రాంగణంలో న్యాయమూర్తి దంపతులకు అర్చకులు వేద ఆశీర్వచనాలు పలుకుగా,ఈవో స్వామి వార్ల శేష వస్త్రాలు, ప్రసాదాలు బహుకరించారు.

# సిద్ద ఆయుర్వేదం తో మోకాళ్ళ నొప్పులకు చెక్

## - తెరమీదకు ప్రాచీన భారతీయ వైద్యం



అగ్ని న్యూస్,మార్కాపురం: ప్రాచీన భారతీయ వైద్యం సిద్ద ఆయుర్వేదం తో మోకాళ్ళ నొప్పులకు, మెడ, నడుము ఇతర దీర్ఘకాలిక నొప్పులకుచెక్ పెట్టవచ్చునని సిద్ద ఆయుర్వేద వైద్యులు డాక్టర్ జగదీష్ అన్నారు. శనివారం మార్కాపురం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువు శ్రీరామ్ ద్వారా సిద్ద ఆయుర్వేదం లో ప్రావీణ్యం పొందానని అన్నారు. క్రమం తప్పకుండా చిన్న చిన్న వ్యాయామాలు చేయడం వల్ల శారీరక సమస్యలు పరిష్కరించుకోవచ్చని తెలిపారు.కీళ్ళ సంబంధించిన వ్యాధులు, వినికిడి లోపం, పక్షవాతం కు ఆక్యుప్రెషర్ విధానం ద్వారా సిద్ద ఆయుర్వేదం తో నయం చేయవచ్చు అని అన్నారు. శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం లో 120 మందికి పైగా వైద్యం చేశామని వైద్య సహాయకులు శ్రీనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాభారతి ప్రతినిధులు జింకల రాం గోపాల్,బచ్చు రామకృష్ణ,వెంకటేష్, రాంచరణ్, అంజిరెడ్డి, వెంకట్, నారాయణ, అనూష పాల్గొన్నారు.

# పెంపుడు జంతువులకు వ్యాక్సినేషన్

## కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల



అగ్ని న్యూస్,ఒంగోలు: నగరంలోని 14వ డివిజన్ సంతపేటలో వున్న పశువుల హాస్పిటల్ నందు శనివారం రాష్ట్ర జూనోసిస్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన పెంపుడు జంతువులకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, జనసేన నాయకులు షేక్ రియాజ్ లు ప్రారంభించారు.ఈ సందర్బంగా జనార్దన్ మాట్లాడుతూ జూనోటిక్ వ్యాధుల ప్రమాదంపై అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం జూలై 6 న ప్రపంచ జూనోసెస్ డే నిర్వహించడం మంచి కార్యక్రమం అన్నారు. జూనోటిక్ వ్యాధికి వ్యతిరేకంగా అవగాహన పెంచడానికి మనం ప్రతి సంవత్సరం ఈ రోజును గుర్తు చేసుకుంటున్నామని తెలిపారు. ఆధునిక సమాజంలో ప్రతి ఇంటిలోనూ పెంపుడు జంతువులు కనిపిస్తున్నాయి. అయితే పెంపుడు జంతువుల ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా లేకుంటే మన ప్రాణాలకూ ముప్పు తప్పదని వైద్యులు హెచ్చరిస్తున్నారని పేర్కొన్నారు. పెంపుడు జంతువుల నుంచి మనుషులకు వ్యాధులు సంక్రమించకుండా అవగాహన కల్పించేందుకు ఏటా జూలై 6న ప్రపంచ జునోసిస్ డే ను నిర్వహిస్తుంటారు. మూగ జీవాల పెంపకంలో అవగాహనతో పాటు అప్రమత్తత ఎంతో అవసరం.కాబట్టి ఒంగోలు నగరంలోని మూగ జీవాలు వున్న ప్రతిఒక్కరు ఈ వ్యాక్సిన్ ను ఉపయోగించుకోవాలి అని ఈ సందర్బంగా జనార్దన్ ప్రజలకు పిలుపునిచ్చారు.

## ఎస్పీ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

**మొదటి పేజీ తరువాయి**

అగ్ని న్యూస్,ఒంగోలు: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, జిల్లా ఎస్పీ తో ఒంగోలులోని ఎస్పీ కార్యాలయంలో శనివారం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ భేటీలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కాపురం నియోజకవర్గం లో నెలకొన్న పరిస్థితులపై చర్చించారు.

## పదవులు అలంకరణ కాదు ప్రజలు ఇచ్చిన బాధ్యత

- కౌన్సిల్ సమావేశంలో పాల్గోన్న ఎమ్మెల్యే ముత్తుముల
- ఎక్స్ అఫీషియో మెంబర్ గా ప్రమాణ స్వీకారం



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గోన్నారు. శాసనసభ్యులుగా ఎన్నికైన అనంతరం మొదటి సారిగా హాజరైన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, కౌన్సిల్ ఎక్స్ అఫీషియో మెంబర్ గా ప్రమాణ స్వీకారం చేశారు. కౌన్సిల్ తీర్మానంలోని అంశాలను పరిశీలించి వాటికీ ఆమోదం తెలియచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పై ప్రతీ ఒక్కరూ స్పందించి, వెంటనే పరిష్కారం చేయాలని పదవులు అలంకరణ కాదని,ప్రజలు మనకు ఇచ్చిన బాధ్యత అని, ఆ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించినపుడే ప్రజల మన్ననలు పొందగలమన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## ఫ్రైడే డ్రైడే అంటే ఇదేనా ?



సీజనల్ వ్యాధులకు కేరాఫ్ అడ్రస్ మారే అవకాశం!

అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని కోటగడ్డ ప్రాంతంలో దుర్గంధం వెదజల్లే అపరిశుభ్రతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ ప్రాంతంలోనే కోటగడ్డ అర్బన్ హెల్త్ క్లినిక్, ఒక బాలికల జూనియర్ కళాశాల, బాలుర జూనియర్ కళాశాల, రెండు బాలికల సంక్షేమ హాస్టళ్ళు కూడా ఉన్నాయి. ఈ విధంగా ప్రస్తుతం వర్షాకాలం కాబట్టి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అపరిశుభ్రంగా ఉండడం వలన దుర్గంధం వెదజల్లి చెత్త పేరుకుపోయి నీటి నిల్వలు ఉండడం వలన దోమలు ఉత్పత్తి చెంది డెంగీ ,మలేరియా వంటి వ్యాధుల ప్రబలే అవకాశాలున్నాయి. ఈ ప్రాంత ప్రజలు జ్వరాలతో అల్లాడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెత్తాచెదారం నీటి నిల్వ లేకుండా పరిశుభ్రం చేసి, దోమల ఉత్పత్తి చెందకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కమనీయంగా చెన్నకేశవ స్వామి శాంతి కళ్యాణం





అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణ ప్రజల ఇలవేల్పు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి శాంతి కళ్యాణం శనివారం కమనీయంగా జరిగింది. స్వామి అమ్మవార్లను ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉభయదాతలుగా గోళ్ళ చంద్రశేఖర్ విజయ లక్ష్మి, బచ్చు మల్లికార్జున రావు కృష్ణ కుమారి, మాడిషెట్టి పేరయ్య వెంకట లక్ష్మీ, పువ్వాడ రాధా కృష్ణమూర్తి రాజ్య లక్ష్మి దంపతులు వ్యవహరించారు. శాంతి కల్యాణం ఏర్పాట్లను ఈ.వో గొలమారి శ్రీనివాసరెడ్డి పర్యవేక్షించారు.

## విజయవంతం గా సంపూర్ణత అభియాన్ కార్యక్రమం

- పాల్గొన్న టీడీపీ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: పట్టణంలోని అంబేద్కర్, జగజ్జీవన్ ఆడిటోరియంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు,కార్యక్రమ కేంద్ర పరిశీలకులు ప్రదీప్ జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా యర్రగొండపాలెం నియోజకవర్గాన్ని కేంద్రం గుర్తించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ఎరిక్షన్ బాబు ధన్యవాదములు తెలిపారు. ఆరోగ్యకరమైన, సాధికారిత, సంపన్నమైన సమాజం వైపుకు ప్రజలందరూ నడిచే విధంగా ముందుకు నడవాలని, ప్రతి మండలాన్ని ఆకాంక్షిత నుండి స్ఫూర్తిదాయక మండలంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ చేతులు కలపాలని తెలిపారు. అనంతరం అందరూ సంపూర్ణత అభియాన్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్బంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ లను పరిశీలించారు. శాఖల పనితీరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఉచిత ఎలక్ట్రీషియన్, కుట్టు మిషన్ శిక్షణ తరగతులు



అగ్ని న్యూస్,మార్కాపురం: ఎన్ ఏ సి శిక్షణా కేంద్రంలో ఉచిత ఎలక్ట్రీషియన్, కుట్టు మిషన్ శిక్షణ శిక్షణా తరగతులు ఈ నెల 11 ప్రారంభమవుతాయని మార్కాపురం మండల మహిళలు, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో తోట చందన తెలిపారు.ఎలక్ట్రీషియన్ కోసం, పదో తరగతి సర్టిఫికేట్‌తో 15 నుండి 45 సంవత్సరాల వయస్సు గల పురుషులు, అలాగే కుట్టు మిషన్ శిక్షణ కోసం 15-45 సంవత్సరాల వయస్సు గల స్త్రీలు కోర్సులో నమోదు చేసుకోవచ్చునీ కేంద్ర ప్రభుత్వ శిక్షణా ధృవీకరణ పత్రం అందించబడుతుందని తెలిపారు. కోర్సు వ్యవధి మూడు నెలలు ఉంటుందనీ మరింత సమాచారం కోసం 9491701128, 8309216131 8099424471 మొబైల్ నంబర్‌ను సంప్రదించాలని యం పి డి ఓ తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత




అగ్ని న్యూస్,మార్కాపురం: పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి పివీ కృష్ణారావు తెలిపారు.కేంద్ర ప్రభుత్వ పిలుపు మేరకు పట్టణంలోని హ్యాపీ హెూమ్స్ నందు అమ్మకు వందనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.వి.కృష్ణారావు మాట్లాడుతూ అమ్మకు వందనం కార్యక్రమంలో భాగంగా నేడు మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. భూ మండలంపై మానవాళికి అవసరమైన మొక్కలను నాటడం మనందరి బాధ్యతని, మొక్కలు పెద్దవిగా పెరిగి చెట్లు అవడం వలన ఆక్సిజన్ కొరత లేకుండా ఉంటుందని అన్నారు. ప్రస్తుత కాలంలో పెరిగి పెద్దయిన చెట్లను నరకడమే తప్పా పెంచడం తెలియని మనిషి చెట్టు విలువ తెలియక ప్రకృతిని అతలాకుతలం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు ఒక్క మొక్కను నాటి భూమాతను కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బొంతల కృష్ణ, సత్యనారాయణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు గ్లోబల్ సిటిజన్స్ గా ఎదగాలి






అగ్ని న్యూస్,మార్కాపురం: స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వేదికగా జరుగుతున్న టీచ్ టూల్ శిక్షణా తరగతులను కోర్స్ రాష్ట్ర అబ్జర్వర్ యస్. సి.ఈ.ఆర్టీ..ప్రొపెసర్ యం.సోమశేఖర బ్రహ్మానందం హాజరై శిక్షణ తరగతులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఈ శిక్షణ తరగతుల ద్వారా తరగతి గదిలో విద్యార్థుల ఉపాధ్యాయుల ప్రవర్తన మార్పు తద్వారా విద్యార్థులలో దాగివున్న ప్రతిభకు తగిన ప్రోత్సాహం ద్వారా గ్లోబల్ సిటిజన్స్ గా అభివృద్ధి చెందేలా చేయడానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందనీ తెలిపారు.ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులను తమ మాటల ద్వారా భోధన ద్వారా కృత్యాల ద్వారా ఆకట్టుకుని ప్రభావశాలిగా వారి భావి జీవితానికి గొప్ప చుక్కాని లా మారటం ఉపాధ్యాయులకు దక్కిన గొప్ప అదృష్టం అని..అరుదైన గౌరవం అని అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోర్సు డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఈ శిక్షణా తరగతులు ద్వారా గడిచిన అనుభవాలను విద్యార్థులకు తోటి ఉపాధ్యాయులతో పంచుకుని వారిలో దాగివున్న నైపుణ్యాలను వెలికి తీయాలని పేర్కొన్నారు. కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ లుగా సిహెచ్. శ్రీనివాసులు, పి. వెంకటేశ్వర్లు, ఏ. శ్రీనివాసులు, నాగరాజు, నరసింహారావు, వ్యవహరించారు. కార్యక్రమంలో ఈవిధ మండలాల నుంచి ఎంపికైన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## నవోదయకు ఎంపికైన ఇరువురు విద్యార్థులు

అగ్ని న్యూస్, తర్లుపాడు: మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల - కారుమానుపల్లి నందు 2023 - 2024 విద్యాసంవత్సరం లో 5 వ తరగతి చదివిన కళ్లం భవాని శంకర్ రెడ్డి కలుజువ్వలపాడు లోని నవోదయ పాఠశాలలో 6 వ తరగతి ప్రవేశానికి ఎంపిక కాబడినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బత్తిని ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సంధర్బంగా ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ మాట్లాడుతూ కారుమనుపల్లి పాఠశాల నుండి 2022 - 2023 విద్యా సంవత్సరంలో దార్ల ప్రణయ్ నవోదయ పాఠశాల ప్రవేశం పొందారని తెలియజేశారు.గత 2 విద్యా సంవత్సరాలుగా కారుమానుపల్లి పాఠశాల విద్యార్థులు నవోదయ పాఠశాలకు 6 వ తరగతి ప్రవేశానికి ఎంపిక అవుతున్నారని పేర్కొన్నారు.ఈ సందర్బంగా ఈ సంవత్సరం ఎంపిక కాబడిన కళ్ళం భవాని శంకర్ రెడ్డిని పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది బత్తినీ ప్రసాద్ దూదేకుల నబి పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ కళ్ళం పుల్లారెడ్డిలు అభినందించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి


కేవలం 499/- మాత్రమే only soft copy

## ది కంభం జనరల్ మర్చంట్ అండ్ ఫ్యాన్సీ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా గర్రె వెంకటేశ్వర్లు



అగ్ని న్యూస్, కంభం: జనరల్ మర్చంట్ అండ్ ఫ్యాన్సీ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా గర్రె వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకయ్యారు. సెక్రటరీగా పరిటాల రాధాకృష్ణ, జాయింట్ సెక్రటరీగా కాకుమాను నాగార్జున, ట్రెజరర్ గా గంగిశెట్టి శ్రీనివాసులు లు ఎన్నికయ్యారు. వీరు ఎన్నిక పట్ల అసోసియేషన్ సభ్యులందరూ హర్షం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యేకు గజమాలతో స్వాగతం పలికిన కౌన్సిలర్ గోన రిప్కా



అగ్ని న్యూస్,గిద్దలూరు: నగర పంచాయతీలో నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశానికి విచ్చేసిన గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కి వార్డు కౌన్సిలర్ గోన రిప్కా నగర పంచాయతీ కార్యాలయంలో గజమాలతో కౌన్సిల్ సమావేశానికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గోన రంజిత్ పాల్గొన్నారు.

## శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగించాలి

- పివి కృష్ణారావు



అగ్ని న్యూస్,మార్కాపురం: భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు మాట్లాడుతూ మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలందరూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగించాలని పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, బి మల్లికార్జున, వై మల్లికార్జున, వంకేశ్వరం పవన్, పెనుగొండ శ్రీనివాసరావు, కనమర్లపూడి శివ, బి లక్ష్మీనారాయణ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## టీచ్ టూల్ ట్రైనింగ్ సెంటర్ ను తనిఖీ చేసిన ఉప విద్యాశాఖాధికారి



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు జరుగుచున్న టీచ్ టూల్ ట్రైనింగ్ సెంటర్ ను ఉప విద్యాశాఖాధికారి ఏ. చంద్రమౌళీశ్వర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. టీచ్ టూల్ ట్రైనింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. టీచ్ టూల్ పై కొన్ని ప్రశ్నలకు పార్టీస్మెంట్సు అడిగి సమాధానాలను రాబట్టారు. ట్రైనింగ్ సెంటర్లో వసతులు, ట్రైనింగ్ తీరు పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ రోజుతో టీచ్ ప్రైమరీ క్లాసెస్ పూర్తి అవుతాయని, రేపు టీచ్ ప్రైమరీ పై ఆర్ వన్ ఎగ్జామ్ ఉంటుందని కోర్సు డైరెక్టర్ వి. గిరిధర శర్మ తెలియజేశారు. ఈ ట్రైనింగ్ కు మాస్టర్ ట్రైనర్స్ గా బత్తిని. వెంకటేశ్వర్లు గౌడ్, వాడకట్టు. వెంకటరమణ వ్యవహరించారు.

## కూటమి గెలుపును హర్షిస్తూ తిరుమల పాదయాత్ర





అగ్ని న్యూస్,మార్కాపురం: ఎన్డీఏ కూటమి మార్కాపురం నియోజకవర్గ శాసన సభ్యులు గా కందుల నారాయణరెడ్డి గెలుపొందిన సందర్భంగా బోయలపల్లె పోలిరెడ్డి తమ స్వగ్రామం కొలభిమునిపాడు గ్రామం నుండి తిరుపతి పుణ్యక్షేత్రానికి పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కలిసి అభినందించారు. అలాగే జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, హుస్సేన్ ఖాన్, పిన్నెబోయిన శ్రీనివాసులు, దుగ్గి రామిరెడ్డి, ఇ.శ్రీనివాసులు, శివకృష్ణ, పిచ్చయ్య, ఫణి, ఐతా.సుబ్బిశెట్టి, వెంకటేశ్వర్లు, జనసేన,తెలుగుదేశం పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల



అగ్ని న్యూస్ , ఒంగోలు: శనివారం మధ్యాహ్నం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు.ముందుగా ఒంగోలు నగరంలోని ఆర్ టి సి డిపో నందు పొనకల మలేశ్వరావు నూతన హైయర్ బస్సు ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్నారు.అనంతరం ఒంగోలు నగరంలోని ఏ1 ఫంక్షన్ హల్ నందు బ్రిలియంట్ కంప్యూటర్స్ వారి ఆధ్వర్యంలో ఇంజనీరింగ్, మెడిసిన్ విద్యార్థులకు ఏర్పాటు చేసిన సెమినార్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# విద్యార్థులకు రాత పుస్తకాలు అందజేత



అగ్ని న్యూస్,కొమరోలు:తాను విద్యాభ్యాసం చేసిన పాఠశాలలో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు రూ.పదివేల విలువైన రాత పుస్తకాలను సమకూర్చిన సందర్భం ఇది. కొమరోలు మండలం కొత్తపల్లె ఎస్బిఎన్ఆర్ఎమ్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో సమీప గ్రామమైన కూరాకు వాని పల్లెకు చెందిన పందనబోయిన గురుప్రసాద్ 6 నుంచి పది తరగతులు చదివాడు. సాఫ్ట్వేర్ గా స్థిరపడినాడు. తాను చదివిన పాఠశాలలో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు రూ పది వేల విలువైన రాత పుస్తకాలను తన వంతు సహాయంగా సమకూర్చాడు. ఆ పాఠశాల కరస్పాండెంట్ బంధువుల నారాయణరెడ్డి, పూర్వం ప్రధానోపాధ్యాయులు కాసిం వలి, ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు లక్ష్మీకాంతమ్మ, రమేష్ బాబు, శేఖరు , ట్రస్ట్ మిత్ర బృందం సభ్యులు నాగూర్ వలి,సారధి,విద్యార్థులు పాల్గొన్నారు.

# జీతాలు ఇస్తారా? ఉరి వేసుకొని చావాలా?



అగ్ని న్యూస్ కొమరోలు: మా 30 నెలల జీతాలు ఇస్తారా? లేదా ఉరి వేసుకొని చావాలా? అని పంచాయితీ పారిశుధ్య కార్మికులు ఉక్రోషం తో కోపోద్రిక్తులు అవుతున్నారు. గ్రామ సర్పంచ్, అధికారులు రాజకీయాలు చేస్తున్నారని 5 రోజులుగా దీక్ష చేస్తున్న పట్టించుకోవటం లేదని వాపోతున్నారు.జీతాలు మంజూరు చేసేవరకు తాము సమ్మె విరమించే ప్రసక్తే లేదని తెలిపారు.గ్రామ సర్పంచ్ జీతాలు మంజూరు చేయకుంటే మూకుమ్మడిగా ఉరి వేసుకోవటానికైనా సిద్ధమే అని తెలిపారు.గ్రామ సర్పంచ్, పారిశుధ్య కార్మికుల జీతాలు దోచుకొని తినటం కంటే అడుక్కొని తినటం మేలని ప్రజలు అంటున్నారు.



# జగనన్న కాలనీల పేరిట రాష్ట్రంలో భారీ కుంభకోణం

## - ఎమ్మెల్యే పత్తిపాటి



అగ్ని న్యూస్, చిలకలూరిపేట: తాము ఎంతోకాలంగా చెబుతున్నట్లు రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం హయాంలో జగనన్న కాలనీల పేరిట భారీ కుంభకోణం జరిగిందని మరోసారి స్పష్టం చేశారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు. మొన్న తన సొంత నియోజకవర్గం చిలకలూరిపేట, నిన్న మాజీ ముఖ్యమంత్రి సొంత జిల్లా, సొంత నియోజకవర్గం పులివెందులలో వెలుగుచూసిన అక్రమాలు అవినీతి కొండలో చిన్నభాగం మాత్రమేనని నిప్పులు చెరిగారు. పేదలకు, పెత్తందార్లకు మధ్యపోరాటం అంటూ పేదల ఇళ్ల పేరిటనే వేల కోట్లు మేసేసిన ఘరానాదొంగ జగన్ అని ధ్వజమెత్తా రు ఆయన. వారి అయిదేళ్ల హయాంలో పేదలకు ఇళ్ళస్థలాలు పేరు చెప్పి జగన్ 11వేల కోట్లుకు పైగా ఖర్చు చేశారని, అందులో సింహభాగం వైకానేతల చేబుల్లోకే వెళ్లాయన్నారు ప్రత్తిపాటి. రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న కాలనీల్లో వెలుగు చూస్తోన్న అక్రమాలపై శనివారం ఒక పత్రికా ప్రకటన విడుద ల చేశారాయన. తమ నియోజకవర్గంలోని పసుమర్రు అనే చిన్న గ్రామంలోనే జగనన్న కాలనీల పేరిట సేకరించిన భూముల్లో కొట్టేసిన కమీషన్ రూ. 1.16కోట్లను రైతుల ఫిర్యాదుతో అవినీతిమంత్రి తిరిగి చెల్లించారని, గుదేవారిపాలెంలో అలానే కోటికి పైగా వసూలు చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఊరిలో వైకాపా నేతలు, అప్పటి ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రభుత్వ పెద్దలు పెద్దఎత్తున డబ్బులు దండుకున్నారన్నారు ప్రత్తిపాటి. అవన్నీ తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లోనే జరిగాయని కింది నుంచి పై వరకు తిలాపాపం తలా పిడికెడు అన్నట్లు పంచుకుని పేదల ఉసురుపోసుకున్నారని మండిపడ్డారాయన. ఏ ఊరిలో ఎక్కడ జగనన్న కాలనీలు ఇవ్వాలో ముందు నిర్ణయించుకుని, ఆ విషయం స్థానిక రైతులకు చెప్పకుండా కారుచౌకగా బినామీల పేరిట భూములు కొనేసి, తిరిగి అవే భూములు ప్రభుత్వానికి మార్కెట్ రేట్లకు అమ్మి సొమ్ము చేసుకున్న ప్రబుద్ధులు వైకాపా దొంగలని తలంటారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదో ఇన్‌సైడర్ ట్రేడింగ్ స్థాయిలో చేశారని, వాటన్నింటిపైనా సమగ్ర దర్యాప్తు చేయించాలని కూడా ముఖ్యమంత్రిని కోరతామన్నారు. ప్రస్తుతం తమ ఎమ్మెల్సీ ఫిర్యాదు తో ముఖ్యమంత్రి చంద్రబాబు పులివెందులలో విచారణకు ఆదేశించారని, అదే రీతిలో రాష్ట్రం మొత్తం జగనన్న కాలనీల పేరిట దోచుకున్న వారి లెక్కలు తేల్చాలన్నారు. జగన్ ప్రభు త్వం జగనన్న లే అవుట్‌ల కోసం కొనుగోలు చేసిన భూముల్లో ప్రతి ఎకరానికి 30 నుంచి 60లక్షల వరకు వాళ్లు జేబుల్లో వేసుకున్నట్లు అనుమానాలన్నాయి అవేగాక కాలనీల పేరు చెప్పి తమ సొంత స్థలాలు, పొలాలు పక్కన నుంచి రోడ్లు వేయించుకుని మరోరూపంలోనూ లబ్దిపొందారని, ఆ పాపాలన్నీ కడిగేయాల్సిన సమయం అసన్నమైందని స్పష్టం చేశారు.



# హైదరాబాద్‌లో భవనాలు అడిగిన చంద్రబాబు..!

## - సీఎంల భేటీ హైలైట్స్ ఇవే




అగ్ని న్యూస్,హైదరాబాద్ :   హైదరాబాద్‌లోని ప్రజాభవన్ వేదికగా జరిగిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భేటీ ముగిసింది. గంట 45 నిమిషాల పాటు జరిగిన ఈ భేటీలో విభజన అంశాలతోపాటు రెండు రాష్ట్రాలకు సంబంధించిన కీలక విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలోనే రెండు రాష్ట్రాలకు సంబంధించి మరిన్ని అంశాలపై చర్చించేందుకు కమిటీలు ఏర్పాటు చేయాలని సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారు. ఈ రెండు కమిటీల్లో ఒకటి మంత్రులతో కూడిన కమిటీ.. మరొకటి అధికారులతో ఏర్పాటు చేయాలని ఇద్దరు ముఖ్యమంత్రులు నిర్ణయించారు.మంత్రులతో కూడిన కమిటీలో తెలంగాణ నుంచి పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉండే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. విభజన చట్టంలో ఉన్న సమస్యలను పరిష్కరించుకునేందుకు ఇది తొలి భేటీ అని.. తర్వాత మరిన్ని సమావేశాలు నిర్వహించాలని ఇద్దరు ముఖ్యమంత్రులు నిర్ణయించినట్లు సమాచారం. మరీ ముఖ్యంగా విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10 లలో ఉన్న అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది.ఉమ్మడి రాష్ట్ర విభజన వేళ తెలంగాణలోని భద్రాచలం నుంచి ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన 5 గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపాలని కేంద్ర హోం శాఖకు లేఖ రాయాలని ఇద్దరు సీఎంలు చర్చించినట్లు తెలుస్తోంది. భద్రాచలం మండలంలోని ఎటపాక, గుండాల, పురుషోత్తపట్నం, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు గ్రామ పంచాయితీలను రేవంత్ రెడ్డి అడిగినట్లు సమాచారం. ఇక రెండు రాష్ట్రాల మధ్య ఉన్న విద్యుత్ బకాయిల గురించి కూడా సీఎంల సమావేశంలో చర్చించినట్లు సమాచారం. అయితే తెలంగాణకు ఏపీ విద్యుత్ బకాయిలు చెల్లించాలని రేవంత్ రెడ్డి..చంద్రబాబు నాయుడుకు సూచించినట్లు తెలుస్తోంది. రెండు రాష్ట్రాల మధ్య చాలా అంశాలు గత పదేళ్లుగా పెండింగ్‌లో ఉండటంతో ఈ ఒక్క భేటీతో అవన్నీ పరిష్కారం కావని భావించి.. మంత్రులు,అధికారుల కమిటీ విస్తృతంగా చర్చించేందుకు ఆ కమిటీలను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ భేటీకి తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుతో పాటు మంత్రులు అనగాని సత్య ప్రసాద్, బి.సి.జనార్దన్‌రెడ్డి, కందుల దుర్గేష్, చీఫ్‌సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్ హాజరయ్యారు



RK అగ్ని న్యూస్ The Power Of Truth
07 ఆదివారం , జులై 2024

# నీట్ లో అలరించిన అరవింద్ గౌడ్

(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

మార్కాపురం పట్టణం లో ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబం లో పుట్టి, సాధారణ పాఠశాలలో విద్యనభ్యసించి మెడికల్ ఎంట్రెన్స్ నీట్ లో నివ్వెరపోయేలా ర్యాంకు సాధించిన వైనం ఇది. అలగాని వాసుదేవ్ చిన్న అల్లు అరవింద్ గౌడ్ గత నెల ఐదో తేదీన ఎన్టీఎ నిర్వహించిన నీట్ పరీక్షా ఫలితాల్లో ఆల్ ఇండియా ర్యాంకు 14556 ర్యాంక్ సాధించాడు. అదేవిధంగా ఓబీసీ కోటాలో 6248 ర్యాంక్ సాధించాడు. గతంలో జవహర్ నవోదయ విద్యాలయం 2 లో ఇంటర్మీడియట్ వరకు చదివాడు.జూన్ నెల 4వ తేదీన ఎన్టీఎ విడుదల చేసిన నీట్ పరీక్షా ఫలితాలలో ఎంబీబీఎస్ సీటు సాధించాడు. ఎంబీబీఎస్ సీటు సాధించిన అల గాని వాసుదేవ్ చిన్న అల్లు అరవింద్ గౌడ్ ను నవోదయ విద్యాలయం 2 కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందము, ఇతర సిబ్బంది ఘనంగా సన్మానించారు.రాబోయే రోజులలో ఉత్తమ డాక్టర్ గా సేవలందించాలని నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు. సమాజానికి ఉత్తమ సేవలందించాలని అధ్యాపక బృందం కోరింది. అరవింద్ గౌడ్ చిన్నప్పుడు నుంచి పట్టుదలతో చదివి, సరస్వతి పుత్రుడిగా విద్యను కొనసాగించి నీట్ లో ఉత్తమ ర్యాంకు సాధించడం అభినందనీయమని కొనియాడారు.ఉత్తమ ర్యాంకు సాధించిన వాసుదేవ్ గౌడ్ మార్కాపురం పట్టణంలోని భగత్ సింగ్ కాలనీలో నివాసం ఉంటున్నారు. ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చి పట్టుదలతో ఉన్నత చదువు చదవాలనే కోరికతో కష్టపడి చదివి ఎంబీబీఎస్ సీటు సాధించడం ఎంతో గర్వ కారణము, సంతోషదాయకమని సిబ్బంది కొనియాడారు.అరవింద్ గౌడ్ ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు మార్కాపురం పట్టణంలోని జియంఆర్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించాడు. ఆరో తరగతి నుంచి 8వ తరగతి వరకు మార్కాపురం మండలం మిట్టమీద పల్లె ఏపీ మోడల్ స్కూల్లో చదవడం జరిగింది. ఆ తర్వాత 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ సెకండియర్ వరకు నవోదయ విద్యాలయం 2 లో విద్యాభ్యాసం కొనసాగించడం జరిగింది. అనంతరం నీట్ పరీక్షకు ప్రిపేర్ అయి ర్యాంకు సాధించడం జరిగింది. నీట్ లో 720 మార్కులకు గాను 670 మార్కులు సాధించి దేశ స్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించడం ఎంతో సంతోషదాయకమని పలువురు సన్నిహితులు అభినందించారు. అరవింద్ తండ్రి క్రిష్ణయ్య గౌడ్ జర్నలిస్టు వృత్తి లో ఉన్నారు.



**- మట్టిలో మాణిక్యం లా మెడిసిన్ లో మెరిశాడు....**




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)